శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# రైతుల కు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

- ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- మండల వారీగా కమిటీల ఏర్పాటు
- జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో శనివారం తిక్కన ప్రాంగణం ధాన్యం కొనుగోలకు సంబంధించి అధికారులు, వ్యాపారులు, రైస్ మిల్లర్ల సమన్వయం కోసం అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు ఎక్కడ నష్టపోకుండా చూడాలని అధికారులని సూచించారు అలాగే ప్రతి మండలానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి దళారులు చేతిలో రైతులు నష్టపోకుండా కమిటీ పనిచేయాలని తెలిపారు ఈ కమిటీల్లో సివిల్ సప్లై సివిల్ సప్లయిస్ అగ్రికల్చర్ పోలీస్ ఖల నుండి ఒకరి ఎంచుకొని కమిటీలు వేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రస్తుతం ఒక పుట్టికి ప్రస్తుతం ఒక పుట్టుకి 16,800 గిట్టుబాటు ధర పలుకుతుందని ఎంఎస్పి ధరకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు రైతులు ఎక్కడ కూడా నష్టపోకూడదని కార్తీక్ తెలియజేశారు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా జరగాలని అధికారును ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర రైతులకు అందాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధర ధాన్యం పండించిన రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ సరఫరాల సంస్థ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు.

**రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ** జిల్లాలో ఆగస్టు 15 తేదీ నుండి ఎడదారు పంట మార్కెట్లోకి వస్తుందని ఇప్పటికీ 30 శాతం వరి కోతలు పూర్తయ్యాయని ముఖ్యంగా కేఎన్ఎం 1638, ఎంటియు 1010, కే ఎన్ ఎం 733 రకాలు సాగు చేశారని దళారులు మిల్లర్లు 16 వేల పుట్టుకుంటున్నారని బయట నుండి చెన్నై, కర్ణాటక, తెలంగాణ నుండి వస్తున్న వ్యాపారస్తులు 16,700 పుట్టు దాన్యం కొంటున్నారని వీళ్ళు నేరుగా రైతులు దగ్గరికి రావడం లేదని రాజుపాలెంలోని బ్రోకర్లు వారు ఏజెంట్లు పంపించి స్థానిక దళారులు ద్వారా ధాన్యాన్ని తీసుకుంటున్నారని వీళ్లు కూడా ధాన్యాన్ని నెమ్ము పేరుతో అదనంగా తీసుకుంటున్నారు జిల్లాలోని ధాన్యాన్ని బయట రాష్ట్రాల్లో చాలా డిమాండ్ ఉందని సివిల్ సప్లై శాఖ అని నమ్ముకుంటే తమకు న్యాయం జరగదని ప్రభుత్వం ప్రకటించిన 19720 రూపాయల మద్దతు ధర కంటే తగ్గించి కొనే వాళ్లపై నేరపరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బయట నుండి వచ్చే వ్యాపారస్తులకు తగిన భద్రత కల్పించాలని రైతు సంఘ నాయకులు తెలియజేశారు. గంగపట్నం రమణయ్య, షాన్వాజ్ ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# స్కిల్స్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఇండియా స్కిల్స్ కాంపిటీషన్-2025 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆనంద్ కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 16-25 ఏళ్ల యువత అర్హులుగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. ఈనెల 30లోపు ఈకేవైసీ ధ్రువీకరణ సహా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉందని వెల్లడించారు. స్కిల్ ఇండియా డిజిటల్ హబ్లో ఎస్ఐడీహెచ్ పోర్టల్లో ప్రత్యేక ఖాతాను ఏర్పాటుచేసుకుని ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని ఆయన వివరించారు. అదనపు సమాచారం కోసం 9966601867, 72073 89948లలో సంప్రదించాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డును అందిస్తారు. అంతే కాకుండా స్కిల్స్ ను మెరుగుపరుచుకోవడానికి ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రీవెన్స్‌కు విశేష స్పందన

- గిరిజనుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరిస్తాం
- నెల్లూరు ఆర్డీఓ అనూష వెల్లడి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెల్లూరు ఆర్డీఓ కార్యాలయం లో నిర్వ హించిన ప్రత్యేక భూ సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక టర్ ఆనంద్ ఆదేశాల మేరకు శనివారం కందుకూరు సబ్ కలెక్టర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రత్యేకంగా గిరిజన సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించారు. నెల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డీఓ అనూష గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు విచ్చేసి ఇళ్ల స్థలాలు, ఇళ్ళు, ఆధార్ కార్డులు, భూ సంబంధిత సమస్యలపై తమ అర్జీలు అందజేశారు. గిరిజనులు అందజేసిన అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ అనూష స్పష్టం చేశారు.

## పలు రైల్వే స్టేషన్లలో రైల్వే పోలీసుల తనిఖీలు

- 17.6 కిలోల గంజాయి పట్టివేత



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, ఒంగోలు, నెల్లూరు రైల్వే స్టేషన్లలో రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రైళ్లలో ప్రయాణిస్తూ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి తదితర మత్తు పదార్థాలను రైళ్లలో రవాణా చేసే వారిపై రైల్వే పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో నెల్లూరు రైల్వే సీఐ సుధాకర్ రావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఆరు కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒంగోలు రైల్వే స్టేషన్ లో పూరి తిరుపతి ఎక్స్ప్రెస్‌లో ప్రయాణిస్తున్న చెన్నై సాలిగ్రామ్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ చంద్, అదే ప్రాంతానికి చెందిన మనీ దూబేలను అదుపులోనికి తీసుకుని విచారించగా, వారి వద్ద 7.6 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చీరాల రైల్వే స్టేషన్లో చేపట్టిన తనిఖీల్లో కేరళ రాష్ట్రం అలపుజ ప్రాంతానికి చెందిన పి ఇబ్రహీం అనే వ్యక్తిని లోకి తీసుకొని అతని వద్ద నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెరసి మొత్తం నలుగురు నిందితుల నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు తరచూ కొనసాగుతూనే ఉంటాయని, గంజేయిని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి పేర్కొన్నారు. తనిఖీలు చేపట్టి ప్రతిభ కనబరిచిన నెల్లూరు ఒంగోలు రైల్వే సీఐలు సుధాకర్, షేక్ మోలా షరీఫ్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రమేష్ గౌడ, నెల్లూరు చీరాల, ఒంగోలు రైల్వే ఎస్సైలు హరిచందన, కొండయ్య, మధుసూదన్ రావు ఇతర రైల్వే పోలీస్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 25822 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 67.380 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.126 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నిరంతరాయంగా యూరియా సరఫరా

- జిల్లాలో 2471 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ
- జిల్లాకు రానున్న మరో 500 మెట్రిక్ టన్నుల యూరియా
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా యూరియాను సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2471 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే 10 రోజుల్లో మరో 500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు చెప్పారు. రైతులు తప్పనిసరిగా తమ వేలిముద్రలు నమోదు చేసుకుని ఆధార్ అధీకృత విధానం ద్వారా యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల తగిన మోతాదు మేరకు మాత్రమే యూరియాను వినియోగించాలని, అధికంగా ఎరువులను వినియోగిస్తే చీడ పీడల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నిర్దేశించిన మోతాదు లోనే యూరియాను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి అంతరాయం కలగకుండా రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఎవరైనా అధిక ధరలకు యూరియా అమ్మితే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు ఎవరైనా సరే యూరియా సరఫరాలో ఇబ్బందులు వున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబరు 8331057285లో సంప్రదించాలని, రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా, సమయానుకూలంగా అందుతున్న యూరియాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

- టీడీపీ వైద్య విభాగం అధ్యక్షులు, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో 1.63 కోట్ల కుటుంబాలకు, 2493 ఆసుపత్రుల్లో 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో నిర్వహించే 3257 రకాల చికిత్సలు యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా పూర్తిగా ఉచితం. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి ఏడాదికి 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడమే యూనివర్సల్ హెల్త్ పాలసీ లక్ష్యం. హైబ్రిడ్ మోడ్‌లో భీమా సంస్థల ద్వారా నగదు రహిత వైద్య సేవలను రాష్ట్ర ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. రానున్న దశాబ్ద కాలంలో రాష్ట్ర, దేశ వ్యాప్తంగా అనేక అంటు వ్యాధులు, జబ్బులు గణనీయంగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుఇన ముందు చూపుతో చంద్రబాబు ఈ పాలసీకి శ్రీకారం చుట్టారు. ఊబకాయం, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి ఊహించని అనారోగ్య ముప్పులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గొప్ప ఎాలసీని అందుబాటులో తేవడం హర్షణీయం. రాష్ట్ర ప్రజల ఆరోగ్యరక్షణ అంశంలో చంద్రబాబు రాజీ పడరు. వారి చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త వెలుగులు చూడబోతున్నాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని చిట్టిచివరి ఇంటి కి సైతం ఆరోగ్య ధీమా, భీమా అందనుంది. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యంను అందించేందుకు విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. యాంటి బయోటిక్స్, మందులకు లొంగని బ్యాక్టీరియాలు తీవ్ర రూపం దాల్చి, వ్యాధుల రూపంలో చుట్టుముట్టి, ప్రజల జేబులకు చిల్లులు పెట్టి, వారిని రోడ్డు పాలు కానీకుండా ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షించి, ఏడాదికి రూ.641.07 కోట్ల ఆర్థిక భారంను కూటమి ప్రభుత్వం భరించనుంది. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా అమలు కానున్న ఈ ఆరోగ్య విధానంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కోట్ల మందికి ప్రయోజనం చేకూరనుంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న నూతన వైద్య విధానం ద్వారా ప్రజలు, పేద, ధనిక అన్న తేడా లేకుండా ఉచిత వైద్యం పొందనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8480 కోట్ల అంచనాతో నివేదిక ఇచ్చి, 4948 కోట్ల నాబార్డు సీఎస్ఎస్, కేంద్ర ప్రత్యేక నిధులను పొంది, 1451 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసి 25 శాతం పనులు చేయకుండా చేతులేత్తేసింది నాటి వైసీపీ ప్రభుత్వం. పీపీపీ విధానం ద్వారా 10 మెడికల్ కళాశాలల నిర్మాణం, నిర్వహణ, వాటికి అనుబంధంగా ఆసుపత్రులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామం. తద్వారా విద్యా బోధన, మెరుగైన వసతులు, వనరులు, భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా వైద్య కళాశాలలు సిద్ధమవుతాయి. రాష్ట్రానికి మంచి జరిగే నిర్ణయం తీసుకున్నా, ప్రజలకు మేలు జరిగే పథకం తెచ్చినా వైసీపీ నేతలు తట్టుకోలేరు.

# రైతులకు బాసటగా వైయస్సార్సీసి కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరణ



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 9వ తేదీన చేపట్టనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్, గిట్టుబాటు ధరపై అన్నదాతల పోరు రైతన్నలకు బాసటగా వైయస్సార్సీపీ కార్యక్రమం పోస్టర్‌ను మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, ఈ నెల 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలోని అన్ని ఆర్డిఓ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి నిరసన తెలియజేసి, రైతుల పక్షాన అధికారులకు వినతి పత్రం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు ఎరువుల కొరత వలన యూరియా కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్న పరిస్థితి అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా, రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలివెళ్లిపోతూ, కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. వ్యవసాయ శాఖ 50 శాతం కంటే ఎక్కువ యూరియా డీలర్లకు ఇవ్వడంతో బ్లాక్ మార్కెట్ను నిరోధించలేకపోతున్నారు. యూరియా లేక పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి (850 కేజీల) ధాన్యానికి గిట్టుబాటు ధర రూ.19,770లు ఉంటే, దానికంటే తక్కువగా అమ్ముకొని రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతాంగం ఒక ఎకరాకు 20వేల రూపాయలు నష్టపోతుందని, కూటమి ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు, మద్దతు ధర అందించేందుకు ముందుకు రావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి పెట్టేలా, ఒత్తిడి తెచ్చేందుకు 9వ తేదీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా రైతు ముంగిటకే పంపిణీ చేశారు. 260 రూపాయలు ఉన్న యూరియా బస్తా, 400 నుండి 600 రూపాయలకు బ్లాక్ మార్కెట్‌లో రైతులు కొనుగోలు చేస్తున్న పరిస్థితి అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు యూరియా అందించాలనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఉచిత భీమా పథకాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఉచిత భీమా పథకాన్ని అమలు చేయాలి నష్టపోయిన రైతులకు సహాయం అందించాలన్నారు. చంద్రబాబు అన్నదాత సుఖీభవా పథకాన్ని మొదటి ఏడాది రైతులకు ఇవ్వకుండా ఎగ్గొట్టాడన్నారు. జగన్మోహన్ రెడ్డి 54 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందిస్తే చంద్రబాబు 46 లక్షల మందికే అన్నదాత సుఖీభవా పథకం పరిమితం చేశాడన్నారు. చంద్రబాబు మొదటి విడత ఎగ్గొట్టి, రెండవ విడతలో 8 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవా ఎగనామం పెట్టాడన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం లేక అధిక వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారు. నెల్లూరు డివిజన్ నందు నెల్లూరు నగరంలోని విఆర్సీ కూడలిలోని మహనీయుడు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో ఉదయగిరి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు సాగనున్న నిరసన దీక్ష, ఆత్మకూరు పట్టణంలో యం.జీ.ఆర్. బస్టాండ్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ సాగుతుందన్నారు. కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రైతుల పోరు జరగనుందన్నారు. సూళ్లూరుపేటలోని జీయన్టీ రోడ్డు నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు, గూడూరు పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, రైతుల పక్షాన ఆర్డిఓకి వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కందుకూరు నియోజకవర్గంతో సహా 6 ప్రాంతాలలో రైతులతో కలిసి, అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందిస్తామన్నారు. ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తాం, ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# సైన్స్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక మాగుంట లేఔట్ ప్రాంతంలోని సైన్స్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని భవన నిర్మాణాలను తనిఖీ చేసి అనుమతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, సర్వేయర్ కామేశ్వరరావు, ప్లానింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ పార్కులో వసతులపై తనిఖీ** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మినీ బైపాస్ ప్రాంతంలోని ఎన్టీఆర్ పార్కును శనివారం సందర్శించారు. పార్కులోని వసతులు, సందర్శకులకు అందుతున్న సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం పార్కు పరిసర ప్రాంతాలలో పాదచారుల మార్గాన్ని ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన దుకాణాలను కమిషనర్ తనిఖీ చేశారు.

**ఖాళీ స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక గోమతి నగర ప్రాంతంలో, ఖాళీ స్థలం లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను, నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను తనిఖీ చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు మేరకు మాత్రమే నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. అనంతరం స్థానిక రామ్మూర్తి నగర్ ప్రాంతంలోని రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడారు.



## రికార్డు స్థాయిలో పలికిన బాల గణనాధుని లడ్డు



**మనుబోలు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మనుబోలు చెర్లోపల్లి రైల్వేగేటు సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాధ స్వామి దేవస్థానం వద్ద కొలువు దీర్చిన బాల గణనాధుని నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి తప్పెట్లు ,బాణా, సంచా,పిల్లల భరత నాట్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలో ఎక్కడ లేని విధంగా నిర్వహించారు. మండలంలో ఎక్కడ లేని విధంగా రికార్డు స్థాయిలో బాల గణనాధుని లడ్డు డబ్బులమాల ఐదు రూపాయాల నాణెం వేలం పాట జరిగింది. ఈ వేలం పాట కార్యక్రమాన్నికి అధిక సంఖ్యలు భక్తులు పోటీ పడ్డారు. స్వామి వారి లడ్డును 403000 రూపాయాలకు కుడితిపల్లి గ్రామానికి చెందిన గుండుబోయిన వెంకయ్య యాదవ్ వారి కుమారుడు గండుబోయిన వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. బండేపల్లి గ్రామానికి చెందిన మేకల యోగేశ్వరరావు 253000 వేలకు వెయ్యి రూపాయాలు డబ్బులు మాలను దక్కించుకున్నారు. ఐదు రూపాయాల కాయిన్‌ను బిసి కాలనీకి చెందిన కావేటి పెంచలయ్య 50000 రూపాయాలకు బద్దంగా పల్లకిలో వినాయకుని నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాన్ని అర్చకులు శ్రీనివాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గందర్ల కృష్ణయ్య,అన్నపూర్ణమ్మ దంపతులు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## సచివాలయ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు



**వింజమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శనివారం నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల ఆత్మగౌరవ సమస్యకు కారణమవుతున్న వాలంటరీ విధులను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. సచివాలయ ఉద్యోగ ఐక్యవేదిక పిలుపు మేరకు ఎంపీడీఓకి శనివారం భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని అదనపు పని భారం తగ్గించాలని కోరుతూ ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశామన్నారు. ఉద్యోగుల పని భారం బాధను పలుమార్లు అధికారులకు వినతిపత్రం ద్వారా తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని మరింత దిగజారుస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణ వాయువు లంటి సచివాలయ ఉద్యోగులు శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్నాయన్నారు. అందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గతంలో వాలంటీర్లు ఒక క్లస్టర్‌కు పరిమితమై నిర్వహించిన విదులను సచివాలయం ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్లకు మ్యాపింగ్ చేసి బలవంతంగా ఇంటింటికి తిరిగే విధులు అప్పగిస్తున్నారన్నారు. వాట్సప్ సర్వీసెస్ సంబంధించి అవగాహన ప్రతి ఇంటికి బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కానీ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం విస్మరించింది



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 6, ప్రబతవార్త :** నెల్లూరు జిల్లాలో సంవత్సరానికి మూడు పర్యాయాలు వరి సాగు చేస్తున్నారని రాష్ట్రంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మాత్రమే రైతులు వరి సాగు చేస్తుంటారని ఏ ప్రభుత్వాలైన గోదావరి జిల్లాల సాగును అనుసరించి పంటల సీజన్ నిర్ణయిస్తున్నారు. ఆ పంటలనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది సంవత్సరం పొడుగునా వంటలు చేసుకుంటూ పోతే ప్రభుత్వానికి ఏమి సంబంధం అనే పాలకుల ఆలోచన విధానం మంచిది కాదని, 30 వేల మంది కవులు రైతులు మద్దతు ధర లేక నష్టానికి పంటలు అమ్ముకున్నారని నెల్లూరు జిల్లాలో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఆదుకోకపోతే వ్యవసాయ పచ్చని భూములు బీడు భూములుగా మార్తాయని అధికారులు గుర్తించాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత వినయ్ నారాయణ కిసాన్ సంఘ్ నేత హరి సర్వోత్తమ రెడ్డిలు సమావేశంలో రైతుల పక్షాన అభిప్రాయం తెలిపారు.

## 9న అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల ఇంటర్వ్యూలు

**ఆత్మకూరు ,సెప్టెంబరు6,ప్రభాతవార్త :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఖాళీగా ఉన్న 4 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులు, 16 హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత తెలిపారు. ఆత్మకూరు ప్రాజెక్ట్ పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో 4వర్కర్ పోస్టులు, 16 హెల్పర్ల పోస్టులకు ఆత్మకూరులోని ఆర్‌డిఓ కార్యాలయంలో 9వతేదీ ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలుజరుగుతాయని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరు తమ కాల్ లెటర్స్ తీసుకొని , తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో 9వతేదీ హాజరు కావాలని సిడిపిఓ సునీలత తెలిపారు.

## నేత్రదానం చేసిన చలంచర్ల శ్రీనివాసరావు



**కావలి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**కావలి పట్టణం నార్త్ జనతాపేటకు చెందిన చల్లంచర్ల వెంకట శ్రీనివాసరావు (75) వృద్ధాప్యం తో మృతి చెందడం జరిగింది ఆయన కోరిక మేరకు కుటుంబసభ్యులు అయన నేత్రాలను దానం చేశారు. ఈ నేత్రాలను శనివారం యల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సిబ్బంది సునీల్ నేత్రాలను సేకరించడం జరిగింది. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 143వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి తెలిపారు.

## కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్న సిఐటియు




**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** సిఐటియు యూనియన్ అనేక కార్మిక యూనియన్లకు అండగా నిలిచి కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కె రెహన బేగం తెలియజేశారు సిఐటియు 5వ పట్టణ మహాసభ కావలి పట్టణంలోని సిఐటియు కార్యాలయములో ఏ.జయంతి కుమారి అధ్యక్షతన శనివారం నిర్వహిం చడం జరిగింది.ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె రహీన బేగం మాట్లాడారు కార్మికుల సమస్యలపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను మార్పు చేసిందని ఆ చట్టాలను సాధించుకునేందుకు కార్మికులు పోరాటాలు చేస్తున్నారని తెలియజేశారు అనేక రంగాల కార్మికులు అంగనవాడీలు, మున్సిపల్ కార్మికులు స్కూల్ స్వీపర్లు, ఔట్సోర్సింగ్ కార్మికులు వారి సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు కొనసాగిస్తున్నారని వారి పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని కనీస వేతనాలు అమలు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని కార్మికులు పోరాటాలు చేస్తున్నారని కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు ఐక్యంగా పోరాటాలను కొనసాగించాలని పోరాటాలు చేసి సమస్యలను సాదించుకోవాలని పిలుపునిచ్చారు. సి ఐ టి యు మాజీ జిల్లా కార్యదర్శి ఎం మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రెండు కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని కార్మికులు పోరాటాలు చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారంలో కాలయాపన చేస్తుందని కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని తెలియజేశారు. ఈ మహాసభలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై.క్రిష్ణ మోహన్, అంగనవాడి వర్కర్స్ నుండి కే.సుభాషిని ఆశా వర్కర్స్ నుండి సౌందర్య స్కూల్ స్లిప్పర్స్ నుండి పద్మ ఎస్డబ్ల్యుఎఫ్ నుండి వి. వెంకటేశ్వర్లు రైల్వే స్వీపర్స్ నుండి రూబెన్ ఇంకా అనేక యూనియన్ల మాట్లాడారు. వీరితోపాటు అనేక రంగాల కార్మికులు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు పట్టణ అధ్యక్షులుగా పసుపులేటి తిరుపాలు కార్యదర్శి గా జి. ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా పి. పెంచలయ్య జాయింట్ సెక్రెటరీ గాయత్రి ట్రెజరీగా రఘురావమ్మ గారి తో పాటు మొత్తం 23 మంది కమిటీ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ట్రాపిక్ నియంత్రణపై ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించిన సిఐ



**సంగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** సంగం బస్టాండ్ సెంటర్‌లో ట్రాపిక్ నియంత్రణ పై ఆటో డ్రైవర్లకు సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ అవగాహన కల్పించారు. ట్రాపిక్ అంతరా యం కలగకుండా ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆటో డ్రైవర్లు ట్రాపిక్ అంతరాయం కలిగిస్తే కేసులు నమో దు చేస్తామన్నారు. బస్టాండ్ సెంటర్‌లో ట్రాపిక్ సమయంలో డ్రైవర్లు ట్రాపిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని సిఐ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్ప కుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నూతన ఏఎంసీ చైర్మన్ ను కలిసిన టిడిపి యువ నాయకులు కోవూరు వెంకీ



**కొడవలూరు, సెప్టెంబర్6 ప్రభాత వార్త :** టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డికి కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అని కొడవలూరు మండల కేంద్ర యువ నాయకులు, నీటి సంఘం అధ్యక్షులు విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బెజవాడ వంశీకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని కోవూరు వెంకీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని గమనిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందే విధంగా అధికారుల ద్వారా అందించడం జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎంతో అభివృద్ధి ఎంతో ప్రతిష్టకంగా ప్రజలకు చేరే విధంగా కృషి చేయడం సంతోషకరమైన విషయమని ఆయన కొనియాడారు. నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు రాబోయే రోజుల్లో తరతరాలకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసే పనులను చెప్పుకునే విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన ఏఎంసీ చైర్మన్ కు పుష్పగుచ్చం అందజేసి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు నీటి సంఘం అధ్యక్షులు నక్క రమణయ్య, అంబాటి విజయ్ కుమార్, గుంటూరు శ్రీనివాస్ యాదవ్, కోవూరు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ గ్రీవెన్స్‌డేలో 14 అర్జీలు స్వీకరణ



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం గిరిజనుల సమస్యలకు సంబంధించి స్పెషల్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజనుల నుంచి 14 అర్జీలను డిప్యూటీ తహసీల్దార్ బషీర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ఈ అర్జీల్లో 11 అర్జీలు 35 కిలోల బియ్యంకు సంబంధించినవి అని, మిగిలిన 3 అర్జీలు ఇళ్ల స్థలాలు కావాలని అర్జీలు పెట్టుకున్నారన్నారు. వీటిని నిశితంగా పరిశీలన చేపట్టి నివేదికను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## పౌష్టికాహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్ నార్త్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లలో కూడా బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయన్నారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలతో ఫలహారం తయారు చేసి చిన్నారులకు అందిస్తే వాటిలో ఉన్న పోషక పదార్థాలు చిన్నారులకు వ్యాధినిరోధక శక్తిని మరింత పెంపుదల చేస్తాయన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో చేసే పోషక పదార్థాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉషా, లత, ఆయాలు, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## ఎట్టకేలకు దుంపల కాలువ ఆక్రమణలకు మోక్షం



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీకి ప్రధాన డ్రైన్‌గా ఉన్న దుంపతల కాలువ పూర్తిగా ఆక్రమణకు గురైందని, దీనిమీద ఎంతోమంది లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ దుంపల కాలువ పరిధిలో 26 మంది గృహస్తులు ఈ కాలువ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించారని ఇటీవల కాలంలో ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు సర్వే ద్వారా గుర్తించి ఆ వివరాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ నేపథ్యంలో ఒక దఫా నోటీసులు కూడా ఆక్రమించిన వారికి అందజేశారు. త్వరలో పంచాయతీ సమావేశం ఏర్పాటు చేసి రెండవ దఫా ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చే పరిస్థితి ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డితో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు సమావేశమయ్యారు. త్వరలోనే దుంపల కాలువకు పూర్తిస్థాయిలో మోక్షం కలిగించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. మొత్తం మీద దుంపల కాలువ ఆక్రమణలకు మార్గం సుగమం కావడంతో కోవూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ జిల్లా మహిళా కార్యదర్శిగా లక్ష్మీకుమారి



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామ సర్పంచ్ వై. లక్ష్మీకుమారిని వైసీపీ నెల్లూరు జిల్లా మహిళా విభాగం కార్యదర్శిగా నియమించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనల మేరకు మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాలతో లక్ష్మీకుమారిని జిల్లా మహిళా కార్యదర్శిగా నియమించారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రసన్నకుమార్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా లక్ష్మీకుమారి పేర్కొన్నారు.

## రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న కొమారి రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఎంపీటీసీ సభ్యులు నాగరాజు తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు చారిటబుల్ ట్రస్టు ద్వారా బుక్స్, పెన్నులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు గత సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కొమారి ప్రసాద్, డైరెక్టర్ శంకర్‌రావులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు భాస్కర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం పట్ల ఆయనకు శాలువా , పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహంగీర్, శివ, ఆదినారాయణ, పద్మ, తదితరులు ఉన్నారు.

## నృసింహుని పవిత్రోత్సవాలలో తిరుచ్చిపై శ్రీవారు



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు6ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో బాగంగా శనివారం సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం చతుస్థానారచ్చన, వేద, దివ్య ప్రబంధ పారయణలు, విశేష హోమాలు నిర్వహించి, నివేదన ,శాత్తుముత్తై నిర్వహించారు. సాయంత్రం చతుస్థానార్చన, వేద పండితులచే వేద, దివ్యప్రబంధ పారాయణాలు విశేష హోమలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచ్చిపై వుంచి కోనలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణలు భక్తులకు కావలసిన వసతి సౌకర్యాలను పర్యవేక్షించారు. స్వామి వారి పవిత్రోత్సవాలను తిరుమల వేదపాఠశాల ఆగమశాస్త్ర పండితుడు రామానుజాచార్యులు ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో ఆలయ ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోధ్ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వామి, తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ లోకనాథం, ఝాన్సీ గార్లు వ్యవహరించారు.

## ప్రతిభావంతుల విద్యార్థులకు మెడికల్ క్యాంపు



**వెంకటాచలం,సెప్టెంబర్ 6,ప్రభాత వార్త:** సర్వేపల్లి నియోజకవర్గం సంబంధించి విభిన్న ప్రతిభావ ంతుల విద్యార్థుల కు మెడికల్ క్యాంపు తేదీ 06/09/25 శనివారం నాడు ఉదయం 10 గంటలకు జడ్పీ హైస్కూల్, వెంకటాచలం నందు జరిగి నది.ఈ మెడికల్ క్యాంపును అదనపు పథక సమన్వయ కర్త శ్రీ డి వేంకట సుబ్బయ్య గారుప్రారంభించారు. సమగ్ర శిక్ష పథకం కింద అందే ప్రతి పథకం అర్హత గల ప్రతి విద్యార్థి కి అందేలా తగు చర్యలు తీసుకొంటున్నామని అలాగే సమగ్ర శిక్ష పని చేసే ప్రతి ఒక్క ఉపాధ్యా యులు ఈఆర్‌టిఎస్, ఐ ఈ డి ఎస్ లు అందరూ కలసి పథకాలు అన్నిటి ని ప్రజలకు అందేలా భాగస్వా ములు కావాలని తెలియచేసారు.6 నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు చెవి విభాగము, కంటి విభాగము ,శారీరక విభాగము, మానసిక విభాగములలో నిపుణులైన (ఏఎల్ఐఎంసిఒ) ఆర్టిఫీషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకర ణాలను సిఫార్సు చేశారు, ఈ శిబిరం నకు సిఎం ఓ పెంచలయ్య,ఐ ఈ కోఆర్డినేటర్ పి ప్రసాద్ రావు, వెంకటాచలం ఎంఈఓ లు ప్రేమ్ సుధీర్ బాబు,శ్రీనివాసులు రెడ్డి,పొదలకూరు ఎంఈఓ శోభనాద్రీశ్వర రావు, హై స్కూల్ హెచ్ ఎం లత గారు స్థానిక ప్నాయకులు నాగార్జున రెడ్డి రాధకృష్ణ రెడ్డి జనసేన నాయకులు సురేష్ నాయుడు మెడికల్ క్యాంపు కు విచ్చేశారు.

## ఆధార్ సేవల పేరుతో అధిక డబ్బులు వసూళ్లు చేస్తే చర్యలు



**దగదర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి గ్రామంలో మీ సేవ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానికి తోడు కొంత మంది వ్యక్తులు ఆధార్ చేస్తామని, ఆన్‌లైన్ సేవ లు ఉపయోగిచి ప్రజల దగ్గర అధిక సంఖ్యలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. తహసీల్దార్ పి.కృష్ణారావు ఈ షాపు మీద దాడి చేసి అతణ్ణి మందలించడం జరిగింది. ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటానని త్వరలోనే ఆధార్ సెంటర్ మీ సేవ వచ్చేలా చూస్తానని చెప్పారు.

## బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు

**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరులోని స్టోన్ హోస్పేట 10వ వార్డుకు చెందిన స్థానికులు దాదాపు 30 మంది భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా శనివారం నగరంలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి వంశీధర్‌రెడ్డి , సురేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా చేరిన వీరినుద్దేశించి జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని, పార్టీలో నూతనంగా చేరిన వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా చేరిన వారిలో భీమవరపు రాఘవేంద్ర, భీమవరపు చిన్న రాఘవేంద్ర ఉన్నారు. వీరంతా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కోసూరు వెంకట సుధీర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. బీజేపీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస్, ఎర్రమల్లి హరికృష్ణ, తన్నీరు సుబ్బారావు, బాలకృష్ణమనాయుడు, కాజా మస్తాన్, గాదంశెట్టి సురేష్‌బాబు, మంచా రవి, రాదయ్య, నీలిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతుకు గిట్టుబాటు ధర కల్పించండి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఎన్ని రకాల ఉద్యోగాలు చేసినా, ఊళ్లేలినా పట్టెడన్నం కోసమే, ఆ పట్టెడన్నం రైతులు పొద్దస్తమానం శ్రమించి పండిస్తేనే దొరుకుతు ందన్నది వాస్తవం. అలాంటి రైతు, నేడు పండి ంచిన పంటకు గిట్టుబాటు ధర లేక విలవిల లాడుతు న్నాడు. ఆరుగాలం కష్టించి కలోగంజితాగి ఆడంబరాలను పక్కనపెట్టి, కష్టనష్టాల కోర్చి రైతు పంట పండిస్తాడు. తీరా కోత దశకు వచ్చాక ధాన్యం అమ్ముకుందామంటే గిట్టుబాటు ధర లేక దయనీయ స్థితిలోకి నెట్టబడుతున్నాడు. పెట్టిన ఖర్చులు కూడా రాక అప్పుల పాలై ఆత్మహత్యలే శరణ్యం అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకుని తక్కువ ధరకే తెగనమ్ముకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో ముందుగా కోతకొచ్చిన కేఎల్ఎం రకం ధాన్యం రూ.16,500లకే దళారులకు అప్పగిస్తున్నారు. గత సంవత్సరం ఇదే రకం ధాన్యం 21 వేల వరకు ధర పలికిందని ఈ ఏడాది దళారులు కేవలం రైతులకు పుట్టికి రూ.16,500 మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిశీలించి ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం పండించే రైతులందరికి గిట్టుబాటు ధర కల్పించాలని, లేదా కనీసం మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, నెల్లూరు జిల్లాలోని రైతులు కోరుతున్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలు, ఇప్పటి వరకు ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, దీంతో దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలియజేస్తున్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాసు



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు కావలి శివాలయం వీధిలోని కళ్యాణమండపం నందు శనివారం కావలి పాత ఊరు లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 50 కి పైగా మోటివేషన్ క్లాసులు నిర్వహించిన ప్రముఖ విద్యావేత్త మోటివేటర్ బాలమిత్ర వాసిరెడ్డి అమరనాథ్ చే మోటివేషన్ క్లాసు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్లామర్ నీ అమ్ముకుంటే నడి సముద్రంలో మునగడం ఖాయం అని తెలియజేశారు లైఫ్ గ్రామర్ ను నమ్ముకుంటే జీవితాంతం గ్లామరస్ మరియు చావాలి డిజిటల్ మేనియా కావాలి లైఫ్ స్కిల్స్ అనే అంశాలతో విద్యార్థిని విద్యార్థులకు వారి దిశా నిర్దేశాలను అమర నాథ్ తెలియజేసి వాళ్లతో కలిపి సుదీర్ఘంగా పంచుకోవడం జరిగింది బాలమిత్ర వినడం కోసం వీరి శిష్యులు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ గ్రూప్ వన్ కు సెలెక్ట్ అయిన జి.మాధురి, ఇరిగేషన్ కార్పొరేషన్, ఎస్ సి, ఎ.ఎల్ మాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా మలుచుకోవాలో వారి మాటల్లో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, పుర ప్రముఖులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి ప్రాంతీయ రవాణా అధికారిగా మురళీధర్



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి ప్రాంతీయ రవాణా అధికారిగా పి.మురళీధర్ శనివారం కావలి రూరల్ మండలం రుద్రకోట వద్ద ఉన్న కావలి ప్రాంతీయ రవాణా కార్యాలయం నందు నూతన బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈయన మచిలీపట్నం నుంచి కావలికి రావడం జరిగింది కావలి వాహన తనిఖీ అధికారి పి. సుందర్ రావు, సహాయ వాహన తనిఖీ అధికారులు కరుణాకర్, లక్ష్మీబాయి, కార్యాలయ ఎ ఓ ,సుభాషిని మరియు కార్యాలయ సిబ్బంది మురళీధర్ కు ఘనంగా స్వాగతం పలికి ఆయనకు పూల మొక్కను అందజేసి దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది

## నేటి మధ్యాహ్నం పెంచలకోన ఆలయం మూత



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు9 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసిం హుని ఆలయం చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం మూసి వేయడం జరుగుతుందని ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. చంద్ర గ్రహణం కారణంగా మధ్యాహ్నం 3 గంటలకు స్వామి వారి ఆలయం, అధిలక్ష్మీ అమ్మవారి ఆలయం, అం జనేయ స్వామి వారి ఆల యం తలుపులు మూసి వేయడం జరుగుతుందన్నారు. తిరిగి ఆలయాలను సోమవారం ఉదయం 9 గం టలకు తెరచి స్వామి వారికి జరుగు నిత్య పూజా కార్యక్రమాలు యధావిదిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ విషయాలను గుర్తించి స్వామి వారి దర్శనానికి రావాలని ఆయన కోరారు.

## కండలేరులో 41 టీయంసీలకు చేరువలో నీటిమట్టం



**కండలేరుడ్యాం(రామూరు), సెప్టంబరు 6ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయం నాటికి జలాశయంలో 40 టీయంసీల నిటీ నిల్వ దాటి ప్రస్తుతం జలాశయంలో 40.900 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 9900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 985 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1125 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## దువ్వూరులో వేడుకగా గంధమహోత్సవం




**సంగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం ద్వూరు గ్రామంలోని ఆస్తానా ఏ నూరియాలో పీఠాదిపతి హజరత్ ఆల్ హజ్ షేక్‌షాబాషా నూరి సాహెబ్ ఆద్వర్యంలో శనివారం రాత్రి మీలాదున్ నబీ బేడుకలు ఘనంగా నిర్వహించారు. సమస్త మానవాళికి శాంతి దూత అయిన మొహమ్మద్ ప్రవక్త సొల్లెల్లాహు అలైహి వసల్లెం వారి జన్మదినాన్ని పురస్కరించుకొని గంధ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందు మేళతాళాల నడుమ గంద మహోత్సవాన్ని గ్రామంలోని పుర వీధులలో ఊరేగింపుగా నిర్వహించారు. గ్రంధం ఆస్తాన ఏ నూరియాకు చేరుకున్న అనంతరం ముస్లీం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రంధమహోత్సవాన్ని తిలకించారు. గంధ మహోత్సవాన్నికి వచ్చిన భక్తులకు గ్రంధాన్ని పంచిపెట్టి ప్రసాదాలు అందజేశారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గంధమహోత్సవం సందర్బంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు సమస్త మానవాళికి శాంతి దూత అయిన మొహమ్మద్ ప్రవక్త జనదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అటువంటి మహానీయుని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. ప్రతి ఒక్కరు సాటి వారి పట్ల ప్రేమ దయ భావనలతో ఉన్నప్పుడే ప్రవక్త కోరుకున్న శాంతియుత సమాజం నెలకొంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆస్థాన ఏ నూరియా కమీటి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీకి బయలుదేరిన టిడిపి నేతలు



**సీతారామపురం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాన పథకం విజయవంతం అయిన సందర్భంగా ఉదయ గిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆద్వర్య ం లో సూపర్ 6 ,సూపర్‌సక్సెస్ కార్యక్ర మం లో భాగంగా ఉదయగిరి నియోజక ర్గంలోని వింజమూరు లో కన్వెషన్ హాల్ వరకు నిర్వహించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ ర్యాలీ సభకు సీతారామపురం మండలం నుండి ప్రత్యేక బస్సులలో భారీగా మహిళలు తరలివెళ్లారు. ర్యాలీ కోసం తరలి వెళ్లేందుకు సిద్దంగా ఉన్న బస్సులను మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, మండల తెలుగు యువత నాయకుడుపసుపులేటి వికాస్ బాబు, దేవ వెంకటేశ్వర్లు, కాశీపోగు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా బత్తల కృష్ణయ్య



**చేజర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర బిజెపి అద్యక్షులు పి.వి.ఎన్ మాదవ్ ,బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌జీ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిల కృషి వల్ల రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా పదవి లభించిందని బత్తల కృష్ణయ్య తెలిపారు.నిత్యం వారి నమ్మకాన్ని కొనసాగిస్తు వడ్డెర సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్బంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ,బిజెపి నాయకులతోపాటు,జిల్లా , మండల నాయకులు తనకు అండగా నిలిచారని సహకరించన వారిందరికి ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ఆధార్ కేంద్రాం ప్రారంభం



**సీతారామపురం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని బిట్ -1 సచివాలయంలో శనివారం నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని టిడిపి మండల నాయకులు ,సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. టిడిపి మండల నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి చేతులు మీదుగా సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సీతారామపురం మండలంలోని ప్రజలు ఆదార్ కార్డులో తప్పుఒప్పులను సరి చేసుకోవడానికి నూతన ఆదార్ కార్డును పొందడానికి తదితర ఆధార్ సమస్యలను పరిష్కరించుకోవడానికి బిట్ -1 సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆదార్ సేవా కేంద్రం ఎంతో గానో ఉపయోగపడుతుందని మండల ప్రజలు ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోం చేసుకోవాలన్నారు. సీతారామపురం మండల కేంద్రం అయినప్పటికి ఆధార్ సేవలకోసం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో మాత్రమే ఆదార్ కార్డు సేవలు కొనసాగించడంతో నిరంతరం ప్రజలు వేచి ఉండాల్సిన పరిస్దితి ఉండేది.అయితే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సీతారామపురం సచివాలయంలో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండల తెలుగు యువత నాయకులు పసుపులేటి వికాస్ బాబు, దేవర వెంకటేశ్వర్లు,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆసియాలను సాధిస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం మోహన్ రావు, ఎస్.కె రెహానా బేగం లు తెలియజేశారు కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం కావలి సిపిఐ ఎం కార్యాలయంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి పి పెంచలయ్య అధ్యక్షతన శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, ఎస్.కె రెహానా బేగం పాల్గొని మాట్లాడారు సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించి సిపిఐఎం అ ఖిలభారత కార్యదర్శిగా పార్లమెంటు సభ్యుడిగా ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తేవడంలో ముందుండి కృషి చేశారన్నారు.యూపీఏ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం లాంటి అనేక చట్టాలు రూపొందించడంలో కీలకమైన పాత్ర పోషించారన్నారు. దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడ్డారన్నారు. సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం తుది శ్వాస విడిచేంతవరకు పనిచేశారని ఆయన ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కృష్ణమోహన్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాట



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నందు భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు గత పదకొండు రోజులుగా విశేష పూజలు అందుకుని భారీ బాణాసంచాతో డబ్బు వాయిద్యాలతో డిజె శబ్దాలతో. మిరిమెట్లు గొలిపే విద్యుత్ కాంతులతో అందరిని ఆకట్టుకునే విధంగా నిమజ్జనానికి బయలుదేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధుని మహాప్రసాదమైన లడ్డు వేలం పాట శనివారం హోరాహోరీగా సాగింది పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు లడ్డు వేలం పాటలో పోటీలు పడగా ప్రముఖ కాంట్రాక్టర్ నోటి ప్రసాదరెడ్డి రెండు లక్షల ఏడు వేలకు పాడగా ఇతరులు రెండు లక్షల పది వేల రూపాయలకు పాడి మహాప్రసాదమైన లడ్డుని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిద్దు, గౌరవ అధ్యక్షులు కండ్లగుంట మధుబాబు నాయుడు, విక్రం రెడ్డి, దేవరకొండ శ్రీనివాసులు ఉపాధ్యక్షులు అలా శీను, మదన్ మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆన్సర్, బాబి, శ్రీనివాసులు, సురేంద్ర,రామకృష్ణ,సాయి కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టిన వాహనం



**దగదర్తి, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** సన్నబట్టి హైవే రహదారిపై విజయవాడ నుంచి వస్తున్న వాహనం అతివేగంతో అదుపు తప్పి ముందు వాహనాన్ని ఢీకొట్టింది. ప్రాణహానీ జరగలేదు. చిన్నపాటి దెబ్బలతో బయటపడ్డారు. డ్రైవర్ ఎస్సై జంపాని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చికెన్ వ్యర్థాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

– తాళ్లపూడి టిడిపి నాయకులు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని తాళ్లపూడి పంచాయతీలో చేపల చెరువులకు చికిని వ్యర్థాలు రవాణా చేసే వారి పై కట్టిన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు అన్నారు. శనివారం తాళ్లపూడి పంచాయతీలోని బరసాల దెబ్బ గిరిజన కాలనీ వద్ద వాహనాన్ని నాయకుల అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేపల చెరువు, చికెన్ వ్యర్థాలు వాడడం వల్ల ఆ చేపలు దాన్ని తినడం వల్ల అనారోగ్య పాలే అవకాశం ఉందని తెలిపారు. గిరిజన కాలనీలో ఇలా జరగడం చాలా దారుణం అన్నారు. ఈ విషయాన్ని శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## నగరంలో రోడ్డు ప్రమాదం

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ఫ్లై ఓవర్ వంతెన పై శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వెళ్తూ ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేసే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరు క్షతగాత్రులు బాధతో విలవిలలాడుతున్నప్పటికీ అందరూ చూస్తూ ఉన్నారే తప్ప ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయలేదు. పోలీసులు కూడా సంఘటన స్థలానికి సమయానికి చేరుకోకపోవడం విచారకరం. సంఘటన జరిగిన గంట తర్వాత 108 ద్వారా క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకరు చికిత్స చేయించుకుని వెళ్లిపోగా, మరొకరి పరిస్థితి ఒకింత ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల సమాచారం ప్రస్తుతానికి తెలియదని, చికిత్స పొందుతున్న వ్యక్తి వివరాలు తెలిపే పరిస్థితి లేకపోవడంతో ఆదివారం పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## మాలకొండలో రూ.1.2 కోట్లతో అన్నదాన భవనం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 6, ప్రభాత వార్త :** మాలకొండ దేవాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచే స్తున్నామని ఆలయ డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్ తెలిపారు.స్ధానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలు సలహాలు మేరకు రూ.1.2కోట్లుతో మాలకొ ండలో ఉచిత అన్నదాన కార్యక్రమ నిర్వహణకు శాశ్వతభవనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఉన్నత అధికారుల ఆమోదం లభించిందన్నారు.త్వరలో టెండరు ప్రక్రియ ప్రారంభ మవుతు ందన్నారు.మాలకొండలో భక్తుల రద్దీ తరచూపెరుగుతుంది.ప్రతి శనివారం సరాసరిన 7వేల మంది దాకాభక్తులు హాజరవుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనంలో కేవలం సుమారు 300మంది మాత్రమే ఒకసారి భోజనం చేసే అవకాశం ఉంది. దీంతో భక్తులు సకాలంలో అన్నప్రసాదాలు స్వీకరించలేకపోతున్నారు. గంటల తరబడి భక్తులు క్యూలో ఎదురు చూడాల్సి ఉంది.ఈ నేపద్యంలో ఇటీవల మంత్రి ఆనంరామనారాయణరెడ్డి స్ధానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మాలకొండ స్వామిని దర్శించారు.ఈ సమస్యను ప్రత్యక్షంగా గమనించారు.సుమారు 1000మంది ఒకేసారి భోజనం చేసేందుకు వసతి సౌకర్యం ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు.

## గిరిజన గ్రామాన్ని గ్రామ కంఠంగా మార్చాలని వినతి

**సెప్టెంబర్ 6 బిట్రగుంట ప్రభాతవార్త:** బోగోలు మండలం బోగోలు గ్రామ పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామాన్ని గ్రామ కంఠంగా మార్చాలని ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లాప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక గిరిజన భూ సమస్యల పరిష్కార వేదికలో కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణకు రామాపురం గ్రామస్తులు శనివారం వినతిపత్రం సమర్పించారు.571 సర్వే నెంబరులో 40 సంవత్సరాల క్రితం స్థానిక రెవెన్యూ అధికారులు అప్పటి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు లేఅవుట్ వేసి గిరిజనులకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆస్థలాలలో పక్కాగృహాలు నిర్మించడం, కరెంటు వసతి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. గృహాలన్నిటిని గ్రామ పంచాయతీ రికార్డులలో నమోదుచేసి ఇంటిపన్ను, నీటిపన్ను, కరెంటు బిల్లు వగైరాలు వసూలు చేస్తున్నారన్నారు. అయితే సదరు గిరిజన గ్రామాన్ని ఇప్పటికీ కూడా రెవెన్యూ రికార్డులలో డొంక పోరంబోకుగా చూపుతున్నారని,తద్వారా నిరు పేద గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణం రెవెన్యూ రికార్డులను సరిచేసి సదరు సర్వే నెంబర్ లోని భూములను గ్రామకంఠంగా మార్చాలనివారు డిమాండ్ చేశారు.సానుకుంగా స్పంధించిన ఆడిఓ తాసీల్దారు ద్వారా సమస్యను పరిష్కరిస్తానిహామీ ఇచ్చారన్నారు.

## అన్నదాత పోరు ర్యాలీకి అనుమతిని ఇవ్వాలి



**కావలి,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు అన్నదాత పోరు ర్యాలీ కార్యక్రమం ఈనెల 9 వ తేదీ నిర్వహించనున్నందున ర్యాలీ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ శనివారం కావలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కావలి డిఎస్పి పి.శ్రీధర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది కాబట్టి దీనికి అనుమతులు ఎస్పీ వద్ద నుండి రావాల్సి ఉంటుంది వారి దగ్గర నుండి అనుమతి తీసుకోవాలని అనంతరం మీకు అనుమతులు ఇచ్చేందుకు సహకరిస్తామని డిఎస్పి శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కనుమర్లపూడి వెంకటనారాయణ, వైసిపి నాయకులు కుందుర్తి కామయ్య, చెన్ను ప్రసాద్ రెడ్డి,మైనార్టీ నాయకులు రసూల్, మహిళా నాయకురాలు పద్మావతి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్పెషల్ గ్రీవెన్స్ డే లో 79 అర్జీలు స్వీకరణ



**కావలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** సమస్యలు ఎదుర్కొంటున్న షెడ్యూల్ తెగలకు చెందిన వారి సౌకర్యార్థం శనివారం కావలి ఆర్డిఓ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ స్పెషల్ గ్రీవెన్స్ డే నందు కావలి ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ షెడ్యూల్ తెగలకు చెందిన వారివద్ద నుండి 79 విజ్ఞప్తులను స్వీకరించడం జరిగింది ఈ విజ్ఞప్తులన్నింటినీ పరిశీలించి వీటన్నింటికీ త్వరలో పరిష్కారం చూపుతామని ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ తెలియజేశారు

## రైతు బాంధవుడుకే కోవూరు ఏఎంసి చైర్మన్ కిరీటం



**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** రైతు బాంధవుడుకే కోవూరు ఏఎంసి చైర్మన్ కిరీటం రైతుల్లో సంతోషం కామాక్షి యాదవ్, కొడవలూ రు మండలం మాజీ మహిళా అధ్యక్షు రాలు కామా క్షి యాదవ్ మాట్లాడుతూ రైతు సమ స్యలు తెలి సిన వ్యక్తి రైతుబిడ్డ రైతు బాంధవుడు సీనియర్ తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డికి కోవూరు మార్కెట్ కమిటీ చైర్మనాగ ఇవ్వడం పట్ల రైతులలో ఆనందం వెల్లి విరుస్తుంది ఈ పదవికి వంశీని ఏర్పాటు చేయడం మన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు కోవూరు రైతాంగం తమ ధన్యవా దాలు తెలియజేస్తున్నారు. రైతు సమస్యల పట్ల అవగాహన కలిగిన కుటుంబానికి చెందిన వంశీకృష్ణారెడ్డి రైతుల సమస్యలు పరిష్కరిస్తారని ఆమె తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని పదవు లు అలంకరించాలని కోరుకుంటూ పూజలు

## మాలకొండ ఆదాయం రూ.8.35లక్షలు



**వలేటివారిపాలెం ప్రభాతవార్త, సెప్టెంబరు 6,** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శని వారం పలువురు భక్తులు దర్శించుకున్నారు.స్వామివారికి తలనీ లాలు సమర్పించారు. పొంగళ్లు పొంగించారు. మొక్కుబ డులను చెల్లించారు.అనంతరరం ఆలయ అధికారులచే నిర్వహి స్తున్న ఉచిత అన్నకార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. తద్వారా సా ్వమివారికి రూ .8,35,851ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతోస్వామివారికి అష్టోత్తరపూజల వలనరూ.6,650లు,కుంకుమార్చనపూజలద్వారా రూ. 19,560 లు,వివాహాల నిర్వహణ వలనరూ.4,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.47,875లు ,వాహనపూజల వలన రూ.3,400లు, ప్రత్యేకదర్శనం రూ.3,07,800లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.460లు,రూముల అద్దెలు రూ.31,990లు,కవర్లు అమ్మకం వలన రూ. 8,900 లు, అన్నదానం నిమిత్తం రూ.2,31,791లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,72,,425లు విరాళాలు 1000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎస్ చంద్ర శేఖర్ భక్తుల ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## మండల పరిషత్‌ను సందర్శించిన జడ్పీ ఇన్‌ఛార్జీ సీఈఓ




**వింజమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జడ్పీ ఇన్‌ఛార్జీ సీఈఓ మోహన్‌రావు సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన మండల పరిషత్ కార్యాలయం సంబంధించి కార్యాలయం రికార్డును పరిశీలించారు. అదే విధంగా కార్యాలయ సిబ్బంది సక్ర మంగా సమయపాలన పాటించేలా విధి నిర్వహణలో అలక్ష్యం లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివా సరెడ్డికు తెలిపారు. ప్రస్తుతం మండల పరిషత్‌లో జనరల్ ఫండ్ 15వ ఆర్ధిక సంఘ నిధులు సుమారు కోటి రూపాయలు పై చిలుకు నిధులు ఉన్నాయని, మండల పరిషత్‌కు వచ్చే నిధులను ప్రాధాన్యత క్రమం లో ఖర్చు చేయాలని పంచాయతీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యతనిస్తూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ శాఖలో సమగ్ర సమావేశం



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త -వైద్యం :** జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ వినూత్న కార్యక్ర మానికి స్వాగతం పలికారు. ప్రత్యేకంగా సబ్ డివిజన్ స్థాయిలో సబ్ డివిజన్ అధికారులు, ఓ ఎం సిబ్బంది, ఇతర సిబ్బందితో ఒక సమగ్ర సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతానికి మామూలుగా డివిజన్ స్థాయి మీటింగ్‌లు జరిగేవి, కానీ ఈ సారి క్షేత్ర స్థాయిలో నిర్వహించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశకాలను, కంపెనీ ఆర్థిక స్థితిని క్షేత్ర స్థాయి సిబ్బందికి తెలియజేసి, ప్రభుత్వం ఆశించిన విధంగా వినియోగదారులకు సకాలంలో ఎటువంటి సేవలు అందిస్తున్నారో తెలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ మీటింగ్ నిర్వహించారు. భవిష్యత్ సవాళ్లను సమగ్రంగా, వినియోగదారులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎస్‌ఈ మాట్లాడుతూ .అనధికార కేబుల్స్ తొలగింపు కార్యక్రమం ఈనెలాఖరు లోపు అన్ని విద్యుత్ పోల్స్‌పై ఉన్న అనధికార కేబుల్స్‌ని గుర్తించి, తొలగించమని స్పష్టమైన ఆదేశాలు ఆజీ చేశారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లకు కూడా తెలియజేయడం ఏమనగా పోల్స్‌పై అనధికార కేబుల్స్ ఉంటే వెంటనే మీరు తొలగించాలని, అనధికార కేబుల్స్ వల్ల ప్రమాదాలు సంభవిస్తున్న పరిస్థిఉతలపై అవగాహన పెంచుతూ కేబుల్ ఆపరేటర్లతో కలిసి సమన్వయంగా ఈ అనధికార కేబుల్స్ తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తొలగించని సందర్భంలో మా సిబ్బంది స్వయంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్స్‌పై ఫీజ్ ఆఫ్ కాల్ నెంబర్, సంబంధిత లైన్‌మెన్ నెంబర్ పెద్ద అక్షరాలతో ట్రాన్స్‌ఫార్మర్స్‌పై వేయడం పద్దతి ప్రవేశపెట్టి వినూత్న ప్రయోగం వినియోగారుల ఫీజ్ ఆఫన కాల్, లైన్‌మెన్ నెంబర్లు ట్రాన్స్‌ఫార్మర్స్‌పై ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు తెలియజేశారు. ప్రస్తుతానికి టౌన్ ప్రాంతంలో దాదాపుగా పూర్తయిన ఈ ప్రయోగం, పూర్తిగా జిల్లా వ్యాప్తంగా త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. దీని ద్వారా సమస్యలు త్వరితగతిన గుర్తించి, పరిష్కరించడానికి సహాయపడుతుందని వెల్లడించారు.ఐవీఆర్‌ఎస్ ఆధారిత వినియోగదారుల ఫీడ్ బ్యాక్ సర్వే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఐవీఆర్ ఎస్ ఆధారిత వినియోగదారుల ఫీడ్ బ్యాక్ సర్వేలో 90 శాతం పైగా సంతృప్తి పొందే విధంగా ప్రతి రోజు కనీసం 20 మంది వినియోగదారులతో కాంటాక్ట్ కావాలని, వారి అభిప్రాయాలను సేకరించి సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని విజయన్ సూచించారు. ఫోన్ చేసిన నెంబర్స్ వారు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేసి సెక్షన్ ఆఫీసులో అందుబాటులో ఉంచాలని, తనిఖీకి సిద్దంగా ఉంచాలని స్పష్టం చేశారు నాణ్యమైన విద్యుత్ సరఫరా రెవెన్యూ వసూళ్లుఉత్తమ నాణ్యత విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నప్పటికి సంస్థకు రావాల్సిన రెవెన్యూ బకాయిలు పూర్తిగా పొందబడడం లేదని, అందువల్ల ప్రతి ఒక్కరు రెవెన్యూ వసూళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేగవంతమైన వసూళ్ల కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షేత్ర పరంగా సిబ్బంది ప్రవర్తన, భద్రతా చర్యలు అధికారులు వారి పరిధిలో విద్యుత్ పనులు జరుగుతున్నప్పుడు అక్కడే ఉండి పనులు చేపించాలని, అలాగే చెట్ల కొమ్మను తొలగించేటప్పుడు కూడా అక్కడే ఉండాలని దాని ద్వారా వినియోగదారు దగ్గర నుంచి పేరు వస్తుందని అలాగే సంస్థకు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన, సమర్థవంతమైన, భద్రతాయుక్తమైన విద్యుత్ సేవలు అందించే దిశగా అడుగులు వేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, టౌన్ నెల్లూరు ఎం.శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు సునీల్ కుమార్, కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్లు విజయ్, కృష్ణవేణి, మునిశేఖర్, సురేషన; గోపాలకృష్ణ, నస్రుల్లా, రమణ, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన, సమర్థవంతమైన, భద్రతాయుక్తమైన విద్యుత్ సేవలు అందించే దిశగా అడుగులు వేసినట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**అనంతసాగరం,సెప్టెంబరు6,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల విద్యాశాఖాధికారులు కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పద్మనాభంలు ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా 19మంది ఉత్తమ ఉపాధ్యా యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిపి పెయ్యల సంపూర్ణ, మండలఅభివృద్ధి అధికారి పి.ఐజాక ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తిర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు జ్ఞానాన్ని అందిం చడమే కాకుండా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే వాస్తు శిల్పులన్నారు. భారతదేశం రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతి , గొప్ప విద్యావేత్త, పండితుడుడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరి ంచుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. విద్యాశాఖ అధికారులు ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయకులకు పూలమాలలు, శాలువాలతో సన్మానించి మెమొంటోలు, సర్టిపికేట్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ నెల్లూరు జిల్లా బూత్ కమిటి నియామకం



**వలేటివారిపాలెం సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** వైసీపీ నెల్లూరు జిల్లా అనుబంధ కమిటీల నియామక ప్రక్రియ కొనసాగుతుంది.ఇందులో బాగంగా నెల్లూరు జిల్లా బూత్ కమిటీ సభ్యులుగా మండలంలోని నలదలపూరుకి చెందిన దామా రమేష్,కాకర్లపాలెంకు చెందిన పెయ్యల హరిబాబులను నియమించారు.ఈ మేరకు అధికారికంగా ప్రకటించినట్లు మండల వైసీపీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం తెలిపారు. వైసీపీ కందుకూరు ఇన్‌చార్జీ బుర్రా మధుసూదనయాదవ్ సూచనలమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఈ నియమాకం జరిగిందని ఆయన తెలిపారు. ఇందుకు కృషిచేసిన వైసీపీ అధినేత జగన్,ఇన్‌చార్జీ బుర్రాతోపాటు మండల పార్టీనేత అనుమోలుకు కమిటీసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్దానం కల్పిస్తున్నట్లు తెలిపారు.వైసీపీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామని రమేష్,హరిబాబులు తెలిపారు.

## సచివాలయం ఉద్యోగుల సమ్మె కార్యచరణ విధానాన్ని కమిషనర్ కు వినతిపత్రం



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఏపీ జెఏసి పిలుపు మేరకు శనివారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు సచివాలయ ఆత్మగౌరవ సమ్మె కార్యచరణ విధానం పై కమిషనర్ కు జేఏసీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు సర్వేల పేరిట, క్లస్టర్ మ్యాపింగ్ విధానాల పడుతున్నటువంటి ఇబ్బందులను వివరిస్తూ, సచివాలయ ఉద్యో గులను పూర్తిగా వాలంటీర్లుగా మార్చేస్తారంటూ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.సచివాలయ ఉద్యోగులు అందరినీ కూడా ప్రొడక్టివ్ బేస్ లో ఉపయోగించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సెక్రెటరీ సతీష్ రెడ్డి, పాండురంగ, సురేష్, మురళీకృష్ణ,బాలు, చైతన్య, శశి, కిరణ్, కోటి, రాజ శేఖర్, సంధ్య నిరోషా షాహిన కుమారి తదితరులు పాల్గొన్నారు,.



# మెడికవర్‌లో క్యాన్సర్ కణితులుకు ఆధునిక వైద్య చికిత్సలు

## మెడికవర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్.రమేష్‌బాబు



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** –వైద్యం క్యాన్సర్ కణితులు, వైద్యం గురించి మెడికవర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్.రమేష్‌బాబు శనివారం మెడికవర్ హాస్పిటల్ నందు మీడియాకి వివరించారు. క్యాన్సర్ అనే పథం విన్న వెంటనే చాలా మందిలో భయంపుడుతుంది.అయితే, వైద్యసాంకేతి కతలో జరుగుతున్న విప్లవాత్మక పురోగతుల వల్ల క్యాన్సర్ ఇకపైనయం కాని వ్యాధి కాదు. ముందస్తు గుర్తింపు సరైన చికిత్స విధానం ద్వారా క్యాన్సర్‌ను సమర్ధవంతంగాఎదుర్కోవచ్చు.ఈవ్యాసంలో క్యాన్సర్ కణితులు, వాటి రకాలు, లక్షణాలు, ఆధునిక చికిత్సా విధానాల గురించి తెలుసుకుందా.

**క్యాన్సర్ అంటే ఏమిటిః** మన శీరంలోని కణాలు సాధారణంగా క్రమపద్ధతిలో పెరిగి విభజన చెందుతాయి. కానీ కొన్ని సార్లు ఈ క్రమం తప్పి, కణాలు అనియంత్రితంగా పెరిగి ఒక ముద్దుగా మా రుతాయి. దీనినే కణితి(ట్యూమర్), అంటారు. కణితులు రెండు రకాలుగా ఉంటాయి.

**నిరపాయకర కణితులుః** నెమ్మదిగా పెరుగుతాయి. చుట్టు పక్కల గణజాలాలకు వ్యాపించవు. శస్త్ర చికిత్స ద్వారా వీటిని సులభంగా తొలగించవచ్చు. సాధారణంగా ప్రాణాపాయం కలిగించవు.

**హానికరకణితులుః** ఇవే నిజమైన క్యాన్సర్ కణితులు. వేగంగా పెరిగి, చుట్టు పక్కల కణజా లాలను దెబ్బతీస్తాయి. రక్తంలేదా లింఫ్ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపిస్తే దాన్ని మెటాస్టాపిస్ అంటారు.

**క్యాన్సర్ రకాలు, లక్షణాలుః** క్యాన్సర్ శరీరంలోని ఏ అవయవంలోనైనా ప్రారంభం కావచ్చు. కొన్ని సాధారణ రకాలు వాటి లక్షణాలు ఇలా ఉన్నాయి.

**రొమ్ము క్యాన్సర్ః** రొమ్ములో గడ్డలు, చర్మ మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావాలు.

**ఊపిరితిత్తుల క్యాన్సర్ః** దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఛాతీ నొప్పి.

**జీర్ణకోశ క్యాన్సర్ః** ఆకలి తగ్గడం, అజీర్ణం, బరువు తగ్గడం, మలంలో రక్తం.

**సర్వైకల్ క్యాన్సర్ః** అసాధారణ యోని రక్తస్రావం, పెల్విక్ నొప్పి. ఈ లక్షణాలు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యల్లో కూడా కనిపించవచ్చు. అయినప్పటికి, అనుమానం ఉన్నప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించడం అత్యంత ముఖ్యం.

**ఆధునిక చికిత్సా విధానాలుః** గతంలో శస్త్రచికిత్స, కీమోథెరపి, రేడియోషన్ మాత్రమేఉండేవి.ప్రస్తుతం కొత్త పద్దతులు కూడా అందుబాటులో ఉన్నాయి.

**టార్గెటెడ్ థెరఫీః** కణాలలోని ప్రత్యేకమైన జన్యు మార్పులను లక్ష్యంగా చేసుకుని మందులు వాడటం, సాధారణ కణాలపై తక్కువ ప్రభావం ఉంటుంది.

**ఇమ్యునోథెరపీః** రోగి నిరోధక వ్యవస్థక ను బలోపేతం చేసి క్యాన్సర్ కణాలను దాడి చేయించడం.

**హ్యార్మోన్ థెరఫీః** రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి హార్మోన్–ఆధారిత క్యాన్సర్లకు ఉపయోగపడుతుంది.

అధునాతన శస్త్రచికిత్స అండ్ రేడియేషన్ః రొబోటిక్ శస్త్రచికిత్స, లాపోరోస్కోపిక్ పద్దతులు, అలాగే స్టీరియోటాక్టిక్ బాడీ రేడియోథెరపి ద్వారా కణితిపై మాత్రమే రేడియేషన్ ప్రభావం పడుతుంది.

**నివారణ, ముందస్తు గుర్తింపుః ఆరోగ్యకర జీవనశైలిః** సక్రమమైన ఆహారం, వ్యాయామం, దూమపానం, మద్యం నివారణ,

**స్క్రీనింగ్ పరీక్షలుః** మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి పరీక్షలు ముందస్తుగా గుర్తించడంలో సహాయపడతాయి.

**లక్షణాలపై అవగాహనః** శరీరంలో అసాధారణ మార్పులు గమనిస్తే నిర్లక్ష్యం చేయకూడదు క్యాన్సర్ ఒక ప్రయాణం లాంటిది.

ఇందులో వైద్యులు, కుటుంబ సభ్యులు, సేనహితులు, కౌన్సిలర్లు మద్దతు అవసరం, ముందస్తుగా గుర్తించడం, ఆధునిక చికిత్సలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను జయించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం సాధ్యమే. క్యాన్సర్ వచ్చిన తరువాత ట్రీట్మెంట్ తీసుకోవడం ఎంత ముఖ్యమో క్యాన్సర్ రాకుండా ముందు జాగ్ర త్తలు దాని గురించి అవగాహన, స్క్రీనింగ్ చేయిం చుకోవడం అంటే ముఖ్యమం.

## రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నరసింహామూర్తికి సూపర్ గురు పురస్కారం



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన దొడ్ల లక్ష్మీ నరసారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డు గ్రహీత తిప్పావఝుల నరసింహామూర్తికి గురుపూజోత్సవం సందర్భంగా ప్రముఖ ఫార్మా కంపెనీ కరోనా రెమిడిస్ వారు. సూపర్ గురు పురస్కరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ తరపువన వారి ప్రతినిధి పి.రవి బుచ్చిరెడ్డిపాళెంలోని నరసిం హమూర్తిని వారి గృహంలో శాలువతో సన్మాంచి,సన్మాన పత్రాన్ని,బహుమతిని అందజేశారు.నరసింహమూర్తి తన పూర్వ విద్యార్ధి హైదరా బాద్‌లో ప్రముఖ షుగర్‌వ్యాధి నిపుణులు,డాక్టర్ శ్రీహరికి ఆశీస్సులు అందజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చేజర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ ఆద్వర్యంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో వారందరికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించి వారిని ఘనంగా సన్మానించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణనన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎంఇఒ –1 ఇందిర సభాఅధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్య అతిధులుగా మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ అమర్, మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, ఎంఇఒ –2 డిసి మస్తానయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఇందిర మాట్లాడుతు రాధాకృష్ణనన్ పుట్టిన రోజు ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం గురువులకు దక్కిన గౌరవం అన్నారు. విద్యార్దులు లక్ష్యం నెరవేరాలంటే ఉపాధ్యాయులు అంకిత భావం ఉండాలన్నారు. విద్యార్దుల ప్రవర్తన తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా చేయడంలో ఉపాధ్యాయుల పై గురుతర బాద్యత ఉందని పేర్కున్నారు. గురువు వల్లనే ఉత్తమ సమాజం ఏర్పడుతుందని రేపటి తరం చిన్నారులకు విద్యాబుద్దుల తోపాటు విలువలు కూడా నేర్పించేది గురువేనని తెలిపారు.ముఖ్య అతిధులుగా పాల్గొన్న ప్రజాప్రతినిదులు ఉత్తమ ఉపాధ్యాయులపై ప్రశంసల వర్షం కురిపించారు. డాక్టర్ రాధాకృష్ణనన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బాలిరెడ్డి రమాదేవి, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## పేదలు సాగు చేసుకుంటున్న భూమిపై బడాబాబుల దందా న్యాయం చేయాలని తహసిల్దారుకి వినతి



**మనుబోలు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** మనుబోలు మండలం కాగితాలు పూర్ గ్రామ బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు సిపిఎం ఆద్వర్యంలో మనుబోలు తాహసిల్దారు రమాదేవికి శనివారం నాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మీడియాతో మాట్లాడుతు కాగితాలపూర్ గ్రామంలో 148 151–1 161 165–1 సర్వే నెంబర్‌లో సుమారు 61 ఎకరాల భూమి ఉందని ఆ భూమిని గత 25 సంవత్సరాలుగా ఆ గ్రామ వెనుక బడిన వర్గాల వారు సాగు చేసుకుంటున్నారని ప్రస్తుతం కొందరు బడాబాబుల కన్ను ఆభూమిపై పడిందని ప్రస్తుత రీ సర్వేలో వారి పేర్లతో ఎల్‌పి నంబర్లు తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తున్నారని అందుకు అధికారులు వారికి అండగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిని ఎవరైతే బడుగు బలహీన వర్గాల వారు సాగు చేసుకుంటున్నారో వారికే ఎల్పీ నంబర్లు ఇవ్వాలని తహసిల్దారుని కోరామని 180 కుటుంబాలు ఆ భూమిని ఎన్నో పోరాటలు చేసి జైళ్ళకు సైతం వెళ్ళి కాపాడుకున్నామని ఆ కేసులు పదేళ్ళు జరిగాయని కోర్టులు చుట్టు తిరిగామని చివరికి ఆ కేసులను కోర్టు కోట్టి వేసిందని జైళ్ళకు వెళ్ళిన వారికి 40 సెంట్లు లెక్కన 25 సంవత్సరాల క్రితం నుండి వారు సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ఈ ఆక్రమంలో తహసిల్దారు వారు స్పందించి పేదల పేరిట ఎల్పి నంబర్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవదానం,సిఐటియు ఆదిశేషయ్య, వెంకటరమణయ్య, బ్రహ్మయ్య, సీనయ్య,అంకయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూమ్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** కోవూరులోని కోనమ్మ తోటలో ఉన్న బ్లూమ్స్ ఆంగ్ల మాధ్యమ పాంశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా పాంశాల మాజీ కరస్పాండెంట్ బాలకృష్ణ సుభాషిని మాట్లాడుతూ ప్రస్తుత కరస్పాండెంట్ బి హరిబాబు పాఠశాలల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యా లను వెలికితీయడంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు ఇందుకుగాను ఆయనను శాలువతో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు ఇదే పాఠశాలకు చెందిన ఇరువురు ఉపాధ్యాయులు పి అశ్వని ఎస్కే షమీం లు జిల్లా స్థాయిలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులకు కూడా పాల్గొని ప్రశంస పత్రాలు పొందారు అన్నారు ఈ సందర్భంగా పలు పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు

## చెరువులో నల్లతుమ్మ చెట్లు అక్రమంగా నరికివేయడంపై రైతులు ఆందోళన





**దగదర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** దగదర్తి గ్రామం చెరువులో నల్లతు మ్మ చెట్లను అక్రమంగా కొట్టుకునే సౌకర్యార్థం చెరువు కట్టను ధ్వంస చేసిన సంఘటనను శనివారం దగదర్తి గ్రామంలో వెలుగు చూసింది. యధేచ్ఛగా గత కొంత కాలం నుండి అక్రమంగా చెట్లను నరికి రవాణా చేస్తున్నారని దగదర్తి గ్రామ రైతులు వాపోయారు. అక్రమ రవాణా కోసం చెరువు కట్టను ధ్వంసం చేయడంతో సమీపంలో గల హరిజనవాడ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వర్షాకాలంలో చెరువు నిండితే హరిజనవాడ పూర్తిగా నీట మునిగే ప్రమాదం ఉందని, ఈ విధంగా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్ధం కావడం లేదని రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి ఈ చెరువు కట్టను నాశనం కాకుండా చూడాలని, అలాగే అక్రమంగా రవాణా చేస్తున్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని అక్కడి వారు డిమాండ్ చేస్తున్నారు. దగదర్తి హరిజనవాడ ప్రజలతో పాటు ఈ సందర్భంగా డీఆర్ ఛానల్ దగదర్తి ట్యాంక్, నీటి సంఘ అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల కృష్ణ, వట్టిగుంట గోపాల్, వర్తినేని కృష్ణ, పేపర్ల సూరిబాబు, పేపర్ల కృష్ణ చావ వెంకటేశ్వర్లు, ముప్పాల సురేష్, ముప్వ సుధాకర్, పి.పాపానాయుడు, బత్తల ఏడుకొండలు, షేక్ బషీర్, మన్నూరు సుబ్బయ్య, తాటిచెట్ల వెంకటేశ్వర్లు, మొలతాటి పవన్, కాకి వెంకటేష్, దేవుళ్ళ జాషువా, మొగిలి శివ, పైడి పెంచలయ్య, బాలు, సుమన్, కొత్త హజరత్తయ్య, సురేష్, రవి, బాబు ఉన్నారు.

## మా భూములకు మా పేర్లు చేర్చి పట్టాలివ్వండి

### - ఆర్డీఓకు మొరపెట్టుకున్న నాయనపల్లి వాసులు



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో శనివారం డివిజన్ పరిధిలోని గిరిజనుల భూ సమస్యలపై, ప్రత్యేక ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం ఆర్డీఓ అనూష నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాపూరు మండలం, ఎంవీపురం పంచాయతీ పరిధిలోని నాయ నపల్లి నుంచి పది మంది రైతులు తరలివచ్చి ఆర్డీఓ అనూషకు వినతిపత్రం అందజేశారు. నాయనపల్లి గ్రామంలో తామంతా నివసిస్తున్నామని, తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమి నమ్ముకుని, ఆ భూమిలో నిమ్మ చెట్లు సాగు చేసుకుంటూ ఫల సాయం పొందుతున్నామని వివరించారు. రీ సర్వే అనంతరం సాగుదారుల పేర్లు కాకుండా స్థానికేతరులైన ఇతరుల పేర్లను సాగుదారులుగా చేర్చారని వాపోయారు. పేద రైతులమైన మాకు న్యాయం చేయాలని ఆర్డీఓకు మొంపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ అనూష మీ భూములను పరిశీలించి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయనపల్లి గిరిజన వాసులు పొట్లూరు రామయ్య, ఇండ్ల రమణయ్య, మనుబోలు హరి, మనుబోలు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం బీసీ కాలనీకి విద్యుత్ సౌకర్యం



**వింజమూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** వింజమూరు మండలం ఏకిస్తీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలోని బీసీ కాలనీలో కొద్ది నెలలుగా నెలకొన్న విద్యుత్ సమస్యను శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు పరిష్కారం చూపారని కాలనీ వాసులు పేర్కొన్నారు. గుక్కెడు నీటి కోసం ఆక్రందన అనే శీర్షికతో వార్త వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే. బీసీ కాలనీలో తాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్య నెలకొని ఉండడంతో ప్రభాతవార్తలో కథనం రావడంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించారు. దాంతో కాలనీవాసంలో ఆనందాలు వెల్లువెత్తాయి.

## భవనాల డెమోలిషన్ పనులను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 6,ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమి షనర్ వై.ఓ నందన్ స్థానిక జేమ్స్ గార్డెన్, వెంకట్రామాపురం ప్రాంతంలో జరుగుతున్న భవనాల డెమోలిషన్ పనులను శని వారం తనిఖీ చేశారు.భవనాల డెమోలిషన్ సమ యంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని పరిసర ప్రాంతాల వారికి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని డ్రైన్ కాలువ నిర్మాణం పనులను ఇంజనీరింగ్ విభా గం అధికారులతో కలిసి కమిషనర్ తనిఖీ చేశారు. నిర్దేశించిన సమయంలోపు ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

## వుడ్ చిప్పర్ మెషిన్ వినియోగంతో కొమ్మలు తరలింపు



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వ్యర్థాల తరలింపు ప్రక్రియలో ప్రధాన సమస్యగా మారిన భారీ చెట్ల కొమ్మల తరలింపును సులభతరం చేసేందుకు పారిశుధ్య కార్మికులకు వుడ్ చిప్పర్ మెషిన్ ను అందు బాటులోకి తెచ్చామని కమి షనర్ వై.ఓ నందన్ శనివారం ప్రకటనలో తెలిపారు. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ సూచనలతో ఏర్పాటు చేసిన వుడ్ చిప్పర్ మిషన్ సహాయంతో భారీ చెట్ల కొమ్మలను సైతం యంత్రంలో ఉంచి పొడిగా మార్చిగలమని తెలిపారు. వుడ్ చిప్పర్ మెషిన్ విని యోగంతో వ్యర్థాల తరలింపు వాహనాలలో తక్కువ స్థలంలోనే చెక్క పొడిని డంపింగ్ యార్డులకు సులభంగా తరలించగలమని, మెషిన్ నుం చి సేకరించిన పొడిని సేంద్రియ ఎరువులుగా కూడా ఉపయో గించుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే





**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అటువంటి వారు పూజ్యనీయులని మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని అటువంటి చదువుకు మూలమైన గురువులను ఎవ్వరూ జీవితంలో మర్చిపోరాదన్నారు. దైవం కంటే ముందు గురువుకే ప్రధాన స్థానం అని అటువంటి గురువులు పూజ్యనీయులని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. శాస్త్రవేత్తలుగా ఉన్నత పదవులు అలంకరిస్తున్న వారంతా గతంలో పాఠశాలల్లో చదివిన వారే అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ప్రధానంగా మండలంలో డ్రాప్ అవుట్స్ అనేది లేకుండా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ గురువుకు ఉన్న స్థానం ఎవ్వరికీ లేదని, అటువంటి గురువులను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలన్నారు.ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో సర్వోత్తమమైనదని, నేటి ఆధునిక విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు మార్గదర్శకం వహించారని అన్నారుభారతదేశం ఆ నాటి నుంచే విశ్వ గురువుగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు సాధించిందన్నారు. పురాణ పురుషుడు శ్రీకృష్ణుడికి సాందీప మహర్షి గురువుగా పూజలు అందుకున్నారన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన వివేకానంద స్వామి రామకృష్ణ పరమహంసను తన గురువుగా మార్గదర్శకం చేసుకున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంల్లో, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో–2 వై. చెంచు లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు , లు ప్రసంగించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మందికి శాలువా , పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా గురువులకు వందనం కార్యక్రమం



**నెల్లూరు సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** **విద్య** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని జిల్లా జనసేన పార్టీ అధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక బివి నగర్లోని కేవిఎన్ ఆర్,వనంతోపు సెంటర్‌లోని మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల, భగత్ సింగ్ కాలనీలోని మునిసిపల్ హై స్కూల్‌లలో గురువుకి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లడుతూ తమ పార్టీ నేత వేములపాటి అజయ్‌కుమార్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అటువంటి ఉపాద్యాయులని సత్క రించడం తన అదృష్టం అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేసి, వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గూనుకుల కిశోర్, శ్రీరామ్, రవి కుమార్, సుధా మాధవ్, గుర్రం కిషోర్, శ్రీపతి రాము, మహేశ్ శర్మ, పెనేటి శ్రీకాంత్, బత్తుల శ్రీకాంత్, గుత్తి శ్రీకాంత్, దివానం సురేష్, మనోజ్, రుషి యాదవ్, వెంకట్ యాదవ్,వర్షాచలం రాజేష్ ప్రశాంత్ గౌడ్, పిల్లెల సురేంద్ర, ఆఫీస్ ఇంచార్జి జమీర్, వీర మహిళలు, కృష్ణవేణి, శాంతికళ, నందిని, లత, వరలక్ష్మి, ప్రమీల, కామాక్షి, సుభాషణమ్మ పాల్గొన్నారు.

## రుణాల రికవరీ మరింత వేగవంతం కావాలి



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి రుణాల రికవరీ మరింత వేగవంతం కావాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజ కుమారి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె కోవూరు మండలం ఏపీఎంలు,సీసీలు, వీవోఏలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకోస్ యాప్‌ను మరింత వేగవంతం చేయడమే కాకుండా ప్రతి మహిళను లక్షాధికారిగా చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి తమవంతుగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా త్వరలో ప్రారంభం కానున్న అక్షరాస్యత కార్యక్రమానికి వీవోఏలు కూడద తమవంతు పాత్ర పోషించి ప్రతి పొదుపు గ్రూపు సభ్యురాలు అక్షరాస్యులు కావాలనే సంకల్పంతో ఈ అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, రాము, మురళి, శోభ, వీఓఏలు ఉన్నారు.

## రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..

### - ఈ నెల 9న రైతుల మహాధర్నా



**కోవూరు,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఒకవైపు ఎరువులు లేక రైతులు అల్లాడిపోతున్నా ఇటు అధికారుల్లో కానీ, అటు ప్రభుత్వంలో కానీ ఎటువంటి స్పందన లేదని వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూరులోని మండల వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఒకటిన్నర సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు దగా పడుతూనే ఉన్నారన్నారు. చంద్రబాబు పాలనలో ఏనాడు కూడా రైతులు సంతోషంగా ఉన్న దాఖలాలు లేవన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో కూడా రైతులు యూరియా విషయంలో అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం యూరియా కోసం పలు ప్రాంతాల్లో రైతులు క్యూలో నిలబడడం, ఎక్కువసేపు నిలబడలేక ఆ ప్రాంతంలో చెప్పులు కానీ, పాస్ పుస్తకాలు పెట్టి పక్కన నీడలో కూర్చునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత వైసీపీ పాలనలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడిన దాఖలాలు లేవన్నారు. అసలు ప్రస్తుతం కోతల సీజన్ ప్రారంభమైనా నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అటు ప్రభుత్వం ఇటు అధికారులు కుంటి సాకులు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఒకవైపు వ్యవసాయ శాఖ మంత్రి యూరియా నిల్వలు ఉన్నాయని చెబుతున్నా పలు ప్రాంతాల్లో యూరియా కోసం క్యూలో రైతులు నిలబడిన దృశ్యాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ఈ ఒకటిన్నర సంవత్సర కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు పండించిన బత్తాయి, వరి , పత్తి ఇతర పంటలకు సరైన మద్దతు ధర లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. రైతుల్లో ఆశించిన మేర ఐకమత్యం లేకపోవడంతో నేటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేకున్నాయన్నారు. రైతులకు అండగా ఎప్పుడూ వైసీపీ ఉంటుందన్నారు. ఈ నెల 9వ తేది నెల్లూరులోని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు జరిగే రైతుల మహాధర్నా ర్యాలీలో కోవూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున రైతులు, వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రైతు వైసీపీ అధికార ప్రతినిధి నరేంద్రరెడ్డి, జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మాజీ సర్పంచ్ ఉమా, పార్టీ సీనియర్ నాయకులు విజయసేనారెడ్డి, ఆదిపరెడ్డి, న్యాయవాది చెంచురెడ్డి, ఎస్టీ సెల్ కన్వీనర్ కె. ప్రసాద్, వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**ముత్తుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** అదానీ ఫౌండేషన్ మద్దతుతో ముత్తుకూరులోని జెడ్‌పి హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మా ఉపాధ్యాయులు వారి అంకితభావం, మార్గదర్శకత్వాన్ని సత్కరించారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, మత్తుకూరు పాఠశాల ఉపాధ్యాయు లందరికి బహుమతులు ప్రధానం చేశారు. టీచర్స్ తమ విద్యార్థులను మంచి ప్రవర్తనతో, విద్యా, మంచి ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హెడ్ మాస్టర్, టీచర్స్, డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్, టి. అరుణ్, కె. రమేష్ బాబు, కరీముల్లా, పాల్గొన్నారు.